లోకం పోకడ

వాళ్లకు మీరే దిక్కు అంటే ఇలా అనుకోలేదు!

10 హెచ్‌పీ అంటే.. బోరుమనుడే!

పెద్ద మోటరుతో రైతుపై మోయలేని భారం

ఒక్కో పంపుసెట్‌తో రూ.లక్షకు పైగా ఖర్చు • రాష్ట్రంలో 27.93 లక్షల వ్యవసాయ పంపుసెట్లు

10హెచ్‌పీకి మారాలంటే 28వేల కోట్లు అవసరం • పారిశ్రామిక, నిర్మాణ రంగాల్లోనే దాని ఉపయోగం

సాగుకు వాడినా తోడే స్థాయిలో నీటి ఊట ఉండాలె • రైతుకు కావాల్సింది 5 హెచ్‌పీ, 3 హెచ్‌పీ మోటర్లే

వ్యవసాయంపై అవగాహన లేని కాంగ్రెస్ నేతలు • చెప్పే 3గంటల కరెంటుకు 10హెచ్‌పీ మోటర్లా?

హైదరాబాద్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): వ్యవసాయ రంగంపై తమకు కనీస అవగాహన లేదని కాంగ్రెస్ నేతలు మరోసారి నిరూపించుకొన్నారు. పంట పండించటానికి ఒక రైతు ఎంత కష్ట పడుతాడు? ఎంత కరెంటు వాడుతాడు? ఎలాంటి పంపులు వాడుతాడు? ఎలాంటి పంటలు వేస్తాడు? నీటి వసతి సంగతేంది? భూగర్భ జలాలను ఎలా వాడుకొంటాడు? అనే అంశాలపై తమ పరిజ్ఞానం సున్నా అని చెప్పకనే చెప్పుకొన్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలన్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై రైతు లోకం తిరగబడటంతో ఇప్పుడు కొత్తరాగం ఎత్తుకొన్నారు. బావులు, బోర్లకు 10 హెచ్‌పీ మోటర్లు బిగించుకొంటే మూడు గంటల్లో పొలం పారుతుందని, అలాంటప్పుడు మూడు గంటల కరెంటు సరిపోతుంది కదా? అని ఓ సచ్చు సలహా ఇచ్చారు. 10 హెచ్‌పీ మోటర్లు ఎక్కడ వాడుతారో కూడా తెలియని అజ్ఞానంలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని రైతులు నవ్వుకొంటున్నారు. సాగు గురించి తెలిసిన ఏ నేత కూడా ఇలాంటి చిల్లర మల్లర మాటలు మాట్లాడరని మండిపడుతున్నారు.

భూగర్భ జలాల సంగతేంది?

పదేండ్ల కిందటి వరకు కూడా మన రాష్ట్రంలో బావులు, బోరు బావులకు 3 హెచ్‌పీ మోటర్లనే వాడేవారు. ఆ తర్వాత 5 హెచ్‌పీకి మారారు. ఈ మోటర్లు భూగర్భం నుంచి నీటిని ఒకేసారి కాకుండా ఒక ధారగా బయటకు తీసుకొస్తాయి కాబట్టి పొలాలు సమృద్ధిగా తడుస్తాయి. భూగర్భ జలాలు లోపల

భారీ వరదలా ఉండవు. చిన్న నీటి ఊటల్లా ఉంటాయి. ఆ నీరు ఎంత ఊట ఉంటుందో అంతే స్థాయిలో రైతులు మోటర్లు వాడుతారు. దాంతో మోటర్ నిరంతరాయంగా నీటిని తోడుతుంది. కొన్ని సందర్భాల్లో నీటి ఊట తగ్గినా ఒకటిరెండు నిమిషాలపాటు ధార ఆగిపోయినా వెంటనే అందుకొంటుంది. అలా పోయటంవల్ల పొలం నలుమూలలా నీరు పారుతుంది. అదే బోరు బావికి 10 హెచ్‌పీ మోటర్ బిగిస్తే పది నిమిషాల్లో ఊటనంతా బయటకు పోస్తుంది. ఆ తర్వాత పరిస్థితి ఏంటి? మళ్లీ నీరు ఊరటానికి సమయం పడుతుంది. ఆ తర్వాత మోటర్ మళ్లీ నీటిని తోడినా.. ముందు పారినంతవరకే పొలం పారుతుంది. ఎందుకంటే అప్పటికే మొదట తోడిన నీరు ఇంకిపోతుంది కాబట్టి.. ఈ విషయం రైతులకు బాగా తెలుసు. నీరు పుష్కలంగా ఉంటేనే 10 హెచ్‌పీ మోటర్‌తో ఉపయోగం. లేదంటే మొదటికే మోసం వస్తుంది. అందుకే బోర్లకు 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లనే వాడుతారు. ఇవేవీ తెలియని కాంగ్రెస్ నేతలు.. తాము చేసిన తప్పులను

> *బోరుబావికి 10 హెచ్‌పీ మోటర్ బిగిస్తే 10 నిమిషాల్లో ఊటనంతా బయటకు పోస్తుంది. ఆ తర్వాత పరిస్థితి ఏంటి? మళ్లీ నీరు ఊరడానికి సమయం పడుతుంది. ఆ తర్వాత మోటర్ మళ్లీ నీటిని తోడినా.. ముందు పారినంత వరకే పొలం పారుతుంది.*

సరిదిద్దుకొనేందుకు రైతులకు అడ్డదిడ్డమైన సలహాలు ఇస్తున్నారు.

మౌలిక, నిర్మాణ, పరిశ్రామిక రంగాల్లోనే..

నిజానికి 10 హెచ్‌పీ మోటర్లు మౌలిక, నిర్మాణ రంగాలతోపాటు.. పారిశ్రామిక రంగంలో ఎక్కువగా వాడుతుంటారు. తెలంగాణ వ్యాప్తంగా తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల్లో 10 హెచ్‌పీ, అంతకు మించిన సామర్థ్యం ఉండే పంపులను వాడుతున్నారు. నిర్మాణ రంగంలో.. పరిశ్రమల్లోనూ 10 హెచ్‌పీ మోటర్ల వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఈ రంగాల్లో ఉపయోగించే నీటి పరిమాణం ఎక్కువ. పైగా ఫోర్స్‌తో నీటిని పంపింగ్ చేసేందుకు 10 హెచ్‌పీ మోటర్ల ఉపయోగం ఎక్కువగా ఉంటుంది. అలాగే గ్రౌండ్ వర్క్‌లో భాగంగా నీటి ఊటను ఎప్పటికప్పుడు పంపింగ్ చేసేందుకు 10 హెచ్‌పీ మోటారు పంపులను వాడుతుంటారు. ఇక పరిశ్రమల్లోనూ వీటిని విరివిగా వాడుతుంటారు. వ్యవసాయంలో 10 హెచ్‌పీ మోటర్లను వాడటం దాదాపు ఉండదనే చెప్పవచ్చు.

ఒక్కో పంపునకు రూ.లక్షకు పైగా భారం

కాంగ్రెస్ నేతలు చెప్పున్నట్టుగా 10 హెచ్‌పీ పంపులను వాడటం రైతులకు మోయలేని భారంగా మారుతుంది. మార్కెట్లో లభించే నాణ్యమైన సీఆర్ఐ, టెక్స్‌మో, సముద్ర, లూబీ, ఎల్లెన్, కిర్లోస్కర్ లాంటి బ్రాండెడ్ 10 హెచ్‌పీ ఒక్కో పంపు సగటు ధర రూ. 45 వేల నుంచి రూ.50 వేల వరకు ఉన్నది. మోటర్‌కు తోడు.. పైపులు, క్లాంపులు, వైర్లు, డబ్బా, స్టార్టర్‌కు మరో రూ.50 వేలకుపైగా ఖర్చు అవుతుంది. ఒకవేళ బోరు లోతు ఎక్కువగా ఉంటే.. ఆ స్థాయిలో పైపులు, వైర్లకు ఖర్చు పెరుగుతుంది. ఈ లెక్కన సగటు ఖర్చును పరిగణనలోకి తీసుకున్నా ఒక్కో మోటర్‌కు రూ.లక్షకుపైగా రైతుపై భారం పడుతుంది.

రూ.28 వేల కోట్లు కావాలి

'10 హెచ్‌పీ మోటర్లంటే.. కొంపలు ముంచేయవ్వారమే' అని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టంగా చెప్తున్నారు. అది యదార్థమేనని రైతులు అంటున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 27.93 లక్షల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. ఇవన్నీ 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్ పంపులే. అక్కడక్కడ ఒకటీ అరా 7.5 హెచ్‌పీ పంపులున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ నేతలు చెప్తున్నట్టుగా రైతులంతా 10 హెచ్‌పీకి అప్‌గ్రేడ్ కావాలంటే ఇప్పటికప్పుడు రైతులపై రూ.28,000 కోట్ల భారం పడుతుంది. ఒక్కో 10 హెచ్‌పీ పంపు సెట్‌కు రూ.లక్షకు పైగా అవుతుంది. ఇప్పుడు వాడుతున్న 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ పంపులను అమ్మినా వచ్చే డబ్బులు పల్లీ బఠానీల లాంటివే. సెకండ్ హ్యాండ్ పంపులను ఎవరూ కొనరు. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుంటే 27.93 లక్షల మోటారు పంపులకు రూ.28,000 కోట్లు అవసరమని నిపుణులు చెప్తున్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతులపై పడబోయే భారం 28,000 కోట్లు అని చెప్తున్నారు.

3 గంటల కరెంటు ఎప్పుడిస్తారు?

> *వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలు అన్న కాంగ్రెస్ నేతలు.. అది ఏ సమయంలో ఇస్తారో చెప్పలేదు. ఇప్పుడు 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలని చెప్తున్నారు. అంతపెద్ద మోటర్లు నడువాలంటే కరెంటు ఎక్కువగా అవసరం అవుతుంది. సాధారణంగా పగటి సమయంలో గృహ వినియోగంతోపాటు పారిశ్రామిక అవసరాలకు ఎక్కువ కరెంటు పోతుంది. ఇటువైపు డిమాండ్ అధికంగా ఉంటుంది కాబట్టి.. ఈ సమయంలో వ్యవసాయానికి 10 హెచ్‌పీ మోటర్ నడిచేంత కరెంటు ఇవ్వటం సాధ్యంకాదు. దీంతో అనివార్యంగా రాత్రిపూటనే వ్యవసాయానికి కాంగ్రెస్ చెప్తున్న మూడు గంటల కరెంటు ఇవ్వాలి. అప్పుడు మళ్లీ ఉమ్మడి రాష్ట్రంలో ఎలాగైతే పాముకాట్లు, కరెంటు షాక్‌లతో రైతులు చనిపోయారో.. అలాంటి పరిస్థితులే వస్తాయి. ఇదీ కాంగ్రెస్ చేయదల్చుకొన్న గొప్ప పని.*

రాష్ట్రమంతటా బీఆర్ఎస్ ప్రభంజనం

- **పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్**

హైదరాబాద్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): ఈ నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతటా బీఆర్ఎస్ పార్టీ ప్రభంజనం స్పష్టంగా కనిపిస్తున్నదని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ మునపటి కంటే అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ అమలుచేసిన సంక్షేమ పథకాలు, పార్టీ మ్యానిఫెస్టో అంశాలే గెలుపునకు దోహదం చేస్తాయని తెలిపారు. ప్రభుత్వం మారితే పథకాలన్నీ ఆగిపోయే ప్రమాదముందనే అభిప్రాయం ప్రజల్లో ఉన్నదని పేర్కొన్నారు. వస్తే కొత్త పథకాలపై కేసీఆర్ హామీలను ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు.

వర్షకాలం

	గరిష్ఠం	కనిష్ఠం
ఆదిలాబాద్	36.9°c	16.4°c
మెదక్	34.2°c	17.1°c
రంగారెడ్డి	34.2°c	15.8°c
నల్లగొండ	34.1°c	20.6°c
నిజామాబాద్	32.8°c	18.2°c
ఖమ్మం	32.0°c	23.0°c
వరంగల్	32.0°c	22.0°c
కరీంనగర్	32.0°c	21.0°c
హైదరాబాద్	31.4°c	19.8°c
మహబూబ్‌నగర్	30.2°c	21.5°c

కోస్గి అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

..కాంగ్రెస్ గూండాగిరీ

మొదటిపేజీ తరువాయి...

సర్పంచ్ హరీశ్‌గౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, రాఘవేందర్‌గౌడ్, శెట్టి శివకుమార్, మద్దూర్ బాలు, ఉప సర్పంచ్ మూచ అశోక్, ఎండీ ఖాశీం రాళ్లతో దాడికి పాల్పడ్డారు. దీంతో వాహనాల అద్దాలు పగిలిపోయాయి. దాడిని అడ్డుకొనేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రయత్నించడంతో ఇరుపక్షాల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని ఇరువర్గాలను పంపించివేశారు. బీఆర్ఎస్ నేతలు అక్కడి నుంచి నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి తమపై దాడిన చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అప్పుడే కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కోస్గి సీఐతో ఎమ్మెల్యే మాట్లాడి దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యానికి నిరసనగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. రేవంత్‌రెడ్డి డౌన్‌డౌన్ అంటూ బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేస్తుండగా.. కాంగ్రెస్ నేతలు మళ్లీ రాళ్లతో దాడి చేశారు. దీంతో పలువురు మహిళలతోపాటు కార్యకర్తలు తీవ్రస్థాయిలో గాయపడ్డారు. వారిని వెంటనే దవాఖానకు తరలించారు.

రేవంత్‌రెడ్డి.. ఖబడ్దార్: పట్నం నరేందర్‌రెడ్డి

'రేవంత్‌రెడ్డి ఖబడ్దార్.. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతలపై దాడులకు పాల్పడుతున్నావు.. మీ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు.. ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్తారు' అని కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కోస్గిలో మంగళవారం గులాబీ పార్టీ శ్రేణులపై హస్తం పార్టీ నేతలు దాడి చేయడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేస్తుంటే కాంగ్రెస్ నేతలు కండ్లు మండి దాడికి తెగబడుతున్నారని ధ్వజమెత్తారు. ఓటమి ఖాయమని గ్రహించి జిమ్మిక్కులు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేయజూస్తే సహించేది లేదని హెచ్చరించారు. రేవంత్‌కు ఘోర ఓటమి ఖాయమని చెప్పారు. కాంగ్రెస్ గెలిచిన తర్వాత తాను సీఎం అయితే మీ అంతు చూస్తానంటూ రేవంత్ మీడియాను హెచ్చరించడం సరికాదని అన్నారు.

కాంగ్రెస్ నేతల దాడిలో ధ్వంసమైన కారు

చెప్పదెబ్బకు 'కంది'పోతావ్!

- **ఆరోపణలు రుజువు చేయకుంటే శిక్షే**
- **ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థికి గండ్రత్ సుజాత హెచ్చరిక**
- **బేల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు**

ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్‌రెడ్డికి చెప్పుచూపుతూ హెచ్చరిస్తున్న సుజాత

ఆదిలాబాద్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డి తనపై చేసిన ఆరోపణలు రుజువు చేయాలని, లేకపోతే చెప్పుదెబ్బలు తప్పవని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత హెచ్చరించారు. మంగళవారం ఆమె ఆదిలాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. కంది శ్రీనివాస్‌రెడ్డి నోరు ఉన్నదని ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సరికాదని అన్నారు. ప్రజాసేవ ముసుగులో ప్రజలను దోచుకునేందుకు వచ్చాడని విమర్శించారు. గతంలో బీజేపీలో ఉన్న కంది.. కమలం పార్టీ అగ్రనేత సంతోష్ తన జేబులో ఉన్నారని బీజేపీ టికెట్లు తాను ఇప్పిస్తానని చెప్పిన ఆయన 3 నెలల్లో కాంగ్రెస్‌లో ఎందుకు చేరారో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము డబ్బులు తీసుకున్నామని చెబుతున్న ఆయన నిరూపించాలని, ఆదిలాబాద్‌లో ఎక్కడకు, ఎప్పుడు రావాలో నిర్ణయించాలని సవాల్ విసిరారు. అమెరికాలో ఉద్యోగులను మోసం చేశాడని, శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు చేయాలని రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. సమావేశంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి ఉన్నారు. ఈనెల 12న చెప్రాలలో శ్రీనివాస్‌రెడ్డి తనను అనుచిత పదజాలంతో దూషించాడని సుజాత ఫిర్యాదు మేరకు బేల పోలీసులు కేసు నమోదు చేశారు.

ఏందయా.. గింత చప్పగనా!

- **రేవంత్‌సభలో చప్పట్లు, స్పందన కరువు**
- **పేలవంగా కాంగ్రెస్ విజయభేరి సభలు**
- **నిర్వాహకులపై రేవంత్ అసహనం**

జనగామ, నవంబర్ 14(నమస్తే తెలంగాణ): 'కూర్చోండి.. కూర్చోండి.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు.. ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లో అమలు చేస్తాం.. కూర్చోండి.. ఎవరూ చప్పట్లు కొడతలేరేంది.. సోనియమ్మ మీ ఇంటికి 4వేల రూపాయలు పింఛన్ పంపిస్తది.. ఇప్పుడన్న చప్పట్లు కొట్టండి.. అరె మళ్ల లేస్తరు.. కూర్చోండి.. కూర్చోం డి.. ఏమైనా దావత్ ఉన్నదా? అట్ల వెళ్లిపోతున్న రు... ఏంది వయా? ఇంత చప్పగనా వయా సభ పెట్టుడు'.. ఇదీ జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ నిర్వహించిన విజయభేరి సభలో చోటుచేసుకున్న దృశ్యం. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతుండగా.. జనం లేచి వెళ్లిపోవడం.. ఆయన వారిని కూర్చోమనడం.. రేవంత్ ఎన్ని చెప్పినా వినకుండా వారు మాటి మాటికీ లేవబోవటం.. ఆయన మళ్లీ వారిని కూర్చోమనటం.. తన ప్రసంగానికి జనం స్పందించకపోవడంతో.. ఆయనే అడిగి మరీ వారితో చప్పట్లు కొట్టించుకోవడం.. చివరికి సభ నిర్వాహకుల మీద విసుగుచెందడం కనిపించింది.

పేలవంగా రేవంత్ సభలు

స్టేషన్‌ఘన్‌పూర్‌తోపాటు, భీలావరంగల్‌లోని హవేలీ లక్ష్మీపురంలో మంగళవారం కాంగ్రెస్ నిర్వహించిన విజయభేరి సభలు అట్టర్‌ఫ్లాప్ అయ్యాయి. ఈ రెండు సభల్లోనూ వెనుకవైపు ఖాళీ కుర్చీలు దర్శనమివ్వగా ముందువైపు కూర్చున్న మహిళలు పదే పదే లేచి వెళ్లిపోయేందుకు ప్రయత్నించారు. రేవంత్ మాట్లాడుతుండగా జనం లేచి నిల్చోవడంతో నిర్వాహకులు బలవంతంగా కూర్చోబెట్టేందుకు ప్రయత్నించారు. రేవంత్ సైతం వారిని కూర్చోవాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల గురించి రేవంత్ వివరిస్తుండగా జనం ఏమాత్రం స్పందించలేదు. సోనియమ్మ పింఛన్ పంపుతుంది చప్పట్లు కొట్టండి అని అడిగి మరీ చప్పట్లు కొట్టించుకున్నారు. మార్పు రావాలి.. కాంగ్రెస్ రావాలి అని తనతోపాటు నినదించాంటే జనం స్పందించకపోవడంతో అసహనానికి గురైన రేవంత్ నిర్వాహకులపై మండిపడుతూ..'ఇంత చప్పగనా వయా' అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. రేవంత్ స్పీచ్ ప్రారంభించకముందే మహిళలు లేచి వెళ్లిపోవటం కనిపించింది.

కాంగ్రెస్ సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో వెళ్లిపోతున్న ప్రజలు

నిపుణ

విద్య, ఉద్యోగ సమాచారం

అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ పరిధిలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ కాలేజీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 39
- **పోస్టులు:** అసిస్టెంట్ ప్రొఫెసర్
- **సబ్జెక్టులు:** బాటనీ, కంప్యూటర్ సైన్స్, కామర్స్, ఎకనామిక్స్, ఎలక్ట్రానిక్స్, ఇంగ్లిష్, హిందీ, మ్యాథ్స్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 27
- **వెబ్‌సైట్:** https://dducollegedu.ac.in

ఆంధ్రా యూనివర్సిటీలో...

విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీలో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 298
- **పోస్టులు:** అసిస్టెంట్ ప్రొఫెసర్
- **అర్హతలు,** ఎంపిక, సబ్జెక్టులు తదితరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 27
- **వెబ్‌సైట్:**https://recruitments.universities.ap.gov.in

డిఫెన్స్‌లో..

మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ పరిధిలోని హెడ్‌క్వార్టర్స్ సెంట్రల్ కమాండ్ (సిగ్నల్స్ బ్రాంచీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 16
- **పోస్టులు:** సివిలియన్ స్విచ్ బోర్డ్ ఆపరేటర్, కుక్, సఫాయివాలా, వాషర్‌మ్యాన్, మెసెంజర్, చౌకీదార్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** ఎంప్లాయ్‌మెంట్ న్యూస్(నవంబర్ 11-17)లో ప్రకటన విడుదలైన 30 రోజుల్లో పంపాలి.
- **వెబ్‌సైట్:** www.indianarmy.nic.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- జీవశాస్త్రం, బయాలజీ, జీఎస్ (గ్రూప్స్, డీఎస్సీ) కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

నర్బడ జెమ్స్ అండ్ జ్యూయలరీ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 3-6-291/4/B, 2వ అంతస్తు, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500029.
ఫోన్: +91-40-4850411, E-మెయిల్: comsec@narbadajewellery.com
వెబ్‌సైట్: www.narbadajewellery.com; CIN: L01222TG1992PLC014173

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరం కొరకు స్టాండ్‌అలోన్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల ఎక్స్‌ట్రాక్ట్ (రూ.లక్షలలో)

క్ర. సం.	వివరాలు	30-09-2023 తో ముగిసిన 3 నెలలకు	30-06-2023 తో ముగిసిన గత 3 నెలలకు	గత సంవత్సరం 30-09-2022 తో ముగిసిన సంబంధిత 3 నెలలు	30-09-2023 తో ముగిసిన ప్రస్తుత కాలానికి సంవత్సరం నుండి తేదీ వరకు	30-09-2022 తో ముగిసిన గత సంవత్సరం కొరకు సంవత్సరం నుండి తేదీ వరకు గణాంకాలు	31-03-2023 తో ముగిసిన గత సంవత్సరం
		(ఆడిట్ చేయనివి)	(ఆడిట్ చేయనివి)	(ఆడిట్ చేయనివి)	(ఆడిట్ చేయనివి)	(ఆడిట్ చేయనివి)	(ఆడిట్ చేసినవి)
I	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	3533.54	3338.83	3959.34	4372.37	4466.61	8336.42
II	కాలానికి నికర లాభం/ (నష్టం) (పన్ను, అసాధారణ అంశాలకు ముందు)	74.45	347.33	57.46	414.74	408.27	428.42
III	పన్నుకు ముందు కాలానికి నికర లాభం/ (నష్టం) (అసాధారణ అంశాల తరువాత)	74.45	347.33	57.46	414.74	408.27	428.42
IV	పన్నుకు తరువాత కాలానికి నికర లాభం /(నష్టం) (అసాధారణ అంశాల తరువాత)	83.71	254.83	71.06	312.39	304.62	336.17
V	కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [కాలానికి లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగినది]	83.71	254.83	71.06	312.39	304.62	336.17
VI	ఈక్విటీ వాటా మూలధనం	2118.41					2118.41
VII	గత సంవత్సరానికి ఆడిట్‌చేసిన బ్యాలన్స్ షీట్‌లో చూపిన విధంగా ఇతర ఈక్విటీ (రివాల్యుయేషన్ రిజర్వు మినహా)	3847.37					3336.57
VIII	షేర్‌కు ఎర్నింగ్స్ (కొనసాగుతున్న, మరియు నిలిపివేసిన కార్యకలాపాల కొరకు) - బేసిక్ : డైల్యూటెడ్:	0.20 0.20	1.23 1.23	0.30 0.30	1.47 1.47	1.66 1.66	1.72 1.72

గమనికలు:
1) పైన పేర్కొన్న స్వతంత్ర ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫార్సు చేయబడినవి, 14 నవంబర్, 2023న జరిగిన వారి సంబంధిత సమావేశాలలో కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే తరువాత ఆమోదించబడినది. కంపెనీ చట్టబద్ధమైన ఆడిటర్లు పైన తెలిపిన ఫలితాలపై పరిమిత సమీక్షను నిర్వహించారు.
2) కంపెనీ యొక్క చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ IND AS 108, 'ఆపరేటింగ్ సెగ్మెంట్' ద్వారా పేర్కొన్న విధంగా చీఫ్ ఆపరేటింగ్ డెసిషన్ మేకర్ (CODM)గా గుర్తించబడినారు. కంపెనీ ఒక సెగ్మెంట్‌లోనే ఆపరేట్ అవుతున్నది. ఆప్రకారం సెగ్మెంట్ సమాచారం విడిగా తెలుపబడలేదు.
3) స్టాట్యూటరీ ఆడిటర్లు సెప్టెంబర్ 30, 2023తో ముగిసిన త్రైమాసిక మరియు అర్ధ సంవత్సరం కొరకు పై ఫలితాల ఆడిట్ నిర్వహించారు. మరియు ఆర్థిక ఫలితాలపై మార్పుచేయని అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు.
4) సంబంధిత గత సంవత్సరానికి సంఖ్యలు ప్రస్తుత ఫలితాలతో వాటిని పోల్చుటకు అవసరమైనచోట రీ-గ్రూప్ చేయబడినవి/ రీ-క్లాసిఫై చేయబడినవి.

డైరెక్టర్ల బోర్డు తరపున
సం/-
సంజయ్ కుమార్ సంఘి
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00629693

హైదరాబాద్
తేదీ: 14 నవంబర్, 2023

ఉదయ్ జ్యూయలరీ ఇండస్ట్రీస్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 3-6-291/4/A, 1వ అంతస్తు, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500029.
ఫోన్: +91-40-48538411, E-మెయిల్: info@udayjewellery.com,
వెబ్‌సైట్: www.udayjewellery.com; CIN: L74900TG1999PLC080813

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరం కొరకు స్టాండ్‌అలోన్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల ఎక్స్‌ట్రాక్ట్ (రూ.లక్షలలో)

క్ర. సం.	వివరాలు	30-09-2023 తో ముగిసిన 3 నెలలకు	30-06-2023 తో ముగిసిన గత 3 నెలలకు	గత సంవత్సరం 30-09-2022 తో ముగిసిన సంబంధిత 3 నెలలు	30-09-2023 తో ముగిసిన ప్రస్తుత కాలానికి సంవత్సరం నుండి తేదీ వరకు	30-09-2022 తో ముగిసిన గత సంవత్సరం కొరకు సంవత్సరం నుండి తేదీ వరకు గణాంకాలు	31-03-2023 తో ముగిసిన గత సంవత్సరం
		(ఆడిట్ చేయనివి)	(ఆడిట్ చేయనివి)	(ఆడిట్ చేయనివి)	(ఆడిట్ చేయనివి)	(ఆడిట్ చేయనివి)	(ఆడిట్ చేసినవి)
I	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	4278.30	3602.03	4326.91	7728.37	8806.42	17828.14
II	కాలానికి నికర లాభం/ (నష్టం) (పన్ను, అసాధారణ అంశాలకు ముందు)	588.39	419.63	347.17	1121.51	987.71	1289.73
III	పన్నుకు ముందు కాలానికి నికర లాభం/ (నష్టం) (అసాధారణ అంశాల తరువాత)	588.39	419.63	347.17	1121.51	987.71	1289.73
IV	పన్నుకు తరువాత కాలానికి నికర లాభం /(నష్టం) (అసాధారణ అంశాల తరువాత)	278.87	301.54	224.34	580.20	481.24	950.19
V	కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [కాలానికి లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగినది]	278.87	301.54	228.34	579.20	481.24	950.19
VI	ఈక్విటీ వాటా మూలధనం	2202.19	2202.19	2202.19	2202.19	2202.19	2202.19
VII	గత సంవత్సరానికి ఆడిట్‌చేసిన బ్యాలన్స్ షీట్‌లో చూపిన విధంగా ఇతర ఈక్విటీ (రివాల్యుయేషన్ రిజర్వు మినహా)	10697.91					6521.31
VIII	షే